# NSS Day Celebrations

**RGUKT, R K Valley** **24 th September 2018**

From rallies to daylight portrayals and plantation to inspiring speeches, NSS wing of RGUKT, R K Valley organized a wide range of programmes in the campus to mark NSS Day on 24 th September 2018. RGUKT, R K Valley i/c Director Dr. S Amarendra Kumar, Administrative Officer Ms. Rathna Kumari, Finance Officer Mr. Bhanu Kiran, have paid tributes to the portrait of Mahatma Gandhi and participated in the rally. The Director revealed in his speech that NSS is in the fore front in serving the society. He advised the students to develop a positive perspective towards service. He also appreciated the volunteers for their dedicated service and various awareness programmes in the adopted villages. NSS Coordinator, Mr. Bhaskaraiah and the NSS Programme Officers, Mr. Konda Reddy, Mr. Ramesh, Mr. Brahmanandaiah, Ms. Koteswari had participated in the programme. Students in daylight portrayals resembling Mahatma Gandi, Subhash Chandra Bose, Jawaharlal Nehru, Bhagath Singh, Tanguturi Prakasham, Alluri Sitha Ramaraju and Potti Sreeramulu was an additional special attraction on the NSS Day Celebrations.

**Photos of the events:**



## విద్యార్థులకు సేవా దృక్పథం అవసరం

ట్రిపుల్‌ఐటీలో విద్యార్థుల ర్యాలీ

**వేంపల్లె, న్యూస్‌టుడే :** విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందాలని ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు అమరేంద్రకుమార్ పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) దినోత్సవం సందర్భంగా సోమవారం ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, టంగుటూరి ప్రకాశం పంతులు, పొట్టిశ్రీరాములు, భగత్‌సింగ్ వేషధారణలతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టరు మాట్లాడుతూ పరోపకారం ఇదం శరీరం అన్న సూక్తితో జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ట్రిపుల్‌ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాలను దత్తత తీసుకుని ఆయా గ్రామాల్లో స్వచ్ఛభారత్, చదువు ప్రాముఖ్యం, పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుకు తీసుకుంటున్న చర్యలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏవో రత్నకుమారి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త భాస్కరయ్య, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు భానుకిరణ్, కొండారెడ్డి, రమేష్, బ్రహ్మానందయ్య, కోటేశ్వరి పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఎన్‌ఎస్‌ఎస్ పాత్ర ముఖ్యమైనది

వేంపల్లె, సెప్టెంబరు 24 : సమాజ సేవా కార్యక్రమాల్లో ఎన్‌ఎస్‌ఎస్ పాత్ర కీలకంగా ఉందని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ ఇన్‌చార్జి డైరెక్టర్ అమరేంద్రకుమార్ సంద్ర పేర్కొన్నారు. మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్యాంపస్ ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహనీయులు గాంధీజీ, సుభాష్‌చంద్రబోస్, నెహ్రూ, పొట్టిశ్రీరాములు, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశంపంతులు వేషధారణల్లో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్యాంపస్ ఆవరణలో శ్రమదానం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డైరెక్టర్ అమరేంద్రకుమార్ మాట్లాడుతూ ట్రిపుల్‌ఐటీ చుట్టుపక్కల గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విశేష కృషిచేశారని తెలిపారు. ఎలాంటి సమాజ సేవా కార్యక్రమాల్లోనైనా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ముందుండి నడిపించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏఓ రత్నకుమారి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త భాస్కరయ్య, ఎఫ్ఓ భానుకిరణ్, కొండారెడ్డి, రమేష్, బ్రహ్మానందయ్య, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు




